ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -110 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 4 ఫిబ్రవరి 2025

# ఏపీలో 73 రైల్వే స్టేషన్లకు కొత్త రూపు

**ఏపీలో రూ.84,559 కోట్ల విలువైన రైల్వే పనులు జరుగుతున్నాయన్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్**

**అందుకే బడ్జెట్ లో ఏపీ పేరు ప్రస్తావించలేదని వెల్లడి**

**ఏపీలో రైల్వే పనులకు సీఎం చంద్రబాబు విశేష సహకారం అందిస్తున్నారని కితాబు**



న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. పలు రాష్ట్రాల్లో రైల్వే పనులు జరుగుతున్న తీరును ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏపీ రైల్వే ప్రాజెక్టుల ప్రస్తావన తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.84,559 కోట్ల విలువైన రైల్వే పనులు ఇప్పటికే జరుగుతున్నాయని వెల్లడించారు. అందుకే బడ్జెట్ లో ప్రత్యేకంగా ఏపీ గురించి ప్రస్తావించలేదని వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని తెలిపారు. యూపీఏ హయాంలో కేటాయించిన నిధుల కంటే 11 రెట్లు అధికంగా నిధులు కేటాయించామని చెప్పారు.

# ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి



-గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాళా

- రంగాల వారీగా పవ్ పాయింట్ ప్రజెంటేషన్

ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో చంద్రబాబు భేటీ




న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.

మిగతా 2లో

## తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం

**రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం**

**లోక్ సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగం**

**దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదన్న రాహుల్**

**తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని వెల్లడి**



2లో

# ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సూచన

విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ

నిధుల పంపకాల విషయంలో పట్టుబట్టవద్దన్న కేంద్ర హోంశాఖ

అమరావతిఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అంశాలను పరిష్కరించుకోవాలని కేంద్ర హోంశాఖ సూచించిందిమిగతాది 2లో...



## చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

**- ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత**

**అభినందించిన సీఎం చంద్రబాబు**



2లో

# ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం

ప్రైవేటు పాఠశాలలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం

ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ

అమరావతిఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : ఏపీలోని ప్రైవేటు పాఠశాలలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజమాన్యాలతో మంత్రి నారా లోకేశ్ నేడు సమావేశమయ్యారు. మిగతాది 2లో...



## టంప్ బెదిరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

**భారత్ రూపాయి మరింతగా పతనం**

**డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి.మిగతాది 2లో...

## కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా ఇచ్చింది

**31,52,753 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిపామన్న నాదెండ్ల**

**రైతులకు రూ.7,222.35 కోట్లు చెల్లించామని వెల్లడి**

**5,00,352 మంది రైతులకు లబ్ధి చేకూరిందని వివరణ**



2లో

## సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

**నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక..**

**49 మందితో రాష్ట్ర కమిటీ,**

**15 మందితో కార్యదర్శివర్గం..**



2లో

# చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

- ట్రస్ట్ తరఫున నాలుగు అంబులెన్సుల అప్పగింత -సూద్‌ను అభినందించిన సిఎం చంద్రబాబు






అమరావతి ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి :
సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటింది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷-లాన్ చేస్తున్నానని' చెప్పారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా ఇచ్చింది: మంత్రి నాదెండ్ల






అమరావతిఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి :రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా ఇచ్చిందని ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 2024%-%25 ఖరీఫ్ సీజన్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా చేపట్టిన 31,52,753 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకుగాను రూ.7,222.35 కోట్లు చెల్లించామని వెల్లడించారు. తద్వారా 5,00,352 మంది రైతులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. "ఇదీ... మా ప్రభుత్వం సాధించిన ఘనత అని సంతోషంగా చెబుతున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రైతుల క్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తుంటారని చెప్పడానికి ఇదొక ఉదాహరణ" అని నాదెండ్ల ట్వీట్ చేశారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్ల గ్రాఫ్‌ను కూడా పంచుకున్నారు.

# ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు.విభజన జరిగి పదేళ్లు దాటినా పలు అంశాలు ఇంకా పరిష్కారం కాలేదు. ఈరోజు జరిగిన సమావేశంలో విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా హోంశాఖ పలు కీలక వ్యాఖ్యలు చేసింది.ఇరు రాష్ట్రాలు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేసింది. నిధుల పంపకాల విషయంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, ఎక్కువ కావాలని పట్టుబడితే రెండు రాష్ట్రాలకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొంది.9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలతో ముందుకు వెళ్లాలని హోంశాఖ సూచించింది. పలు అంశాలపై తదుపరి సమావేశంలో ఒక నిర్ణయానికి వద్దామని హోంశాఖ తెలుగు రాష్ట్రాల అధికారులకు తెలిపింది.

# ఏపీలో 73 రైల్వే స్టేషన్లకు కొత్త రూపు

(మొదటి పేజీ తరువాయి)
మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం: రాహుల్ గాంధీ

ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి :
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదని ఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని తెలిపారు. ఇక, రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలు ప్రతి సంవత్సరం ఒకేలా ఉంటున్నాయని విమర్శించారు. మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం మంచిదేనని, కానీ ఇప్పటిదాకా ఆ పథకంతో ఒరిగిందేమీలేదని వ్యాఖ్యానించారు. మేకిన్ ఇండియా ఆచరణలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారని రాహుల్ గాంధీ అన్నారు. చాలా సంస్థలు ఉత్పాదనలు పెంచడానికి ప్రయత్నించాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఉత్పత్తులను చైనాకు అప్పగించామని అన్నారు. ఉత్పత్తుల పెంపుపై భారత్ దృష్టి సారించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ విప్లవం గేమ్ చేంజర్ లా నిలుస్తుందని రాహుల్ అభిప్రాయపడ్డారు.60 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా జీడీపీ పడిపోయిందని... 2014లో 15.3 శాతం ఉన్న జీడీపీ 12.6 శాతానికి పడిపోయిందని వివరించారు. ఏఐలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ముందు అకస్మాత్తుగా 70 లక్షల ఓట్లు పెరిగాయని, ఓటర్ల సంఖ్య ఉన్నట్టుండి ఎందుకు పెరుగుతోందో ఈసీ చెప్పాలని అన్నారు.

# సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

నెల్లూరు,,ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి :
భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమామహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏవీ నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

# ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. 'దక్షిణాది రాష్టాల్లో్ర ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలన తో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్టాన్ని్ర ఆర్థికంగా




గ్గటెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు.
ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.
------------

# టంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

(మొదటి పేజీ తరువాయి)
ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పోటీ పడదాం... అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్థత వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. పాఠశాల విద్యలో సంస్కరణలపై మేం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ముందుకు వెళుతున్నాం. నేను ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. వైసీపీ పాలనలో గందరగోళంగా మారిన విద్యావ్యవస్థను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం. మేం చిత్తశుద్ధితో చేయాలనే తపనతో ఉన్నాం.
విద్యా రంగంలో ప్రైవేటుకు, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అందరం కలిసి విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం. యువగళం పాదయాత్ర సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం నా దృష్టికి వచ్చాయి. పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం. ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుంటాం" అని చెప్పారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 ఫిబ్రవరి 2025

# ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో వేగంగా పరిష్కరించండి.

## -మనమిత్ర ద్వారా పౌర సేవలు అందించండి. - -పిజిఆర్ఎస్ కు 198 దరఖాస్తులు. --జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 03:
ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సేకరిస్తున్న సర్వే పగడ్బందీగా నిర్వహించి నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో 17 శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను జియో ట్యాగింగ్ చేసి ఫోటో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే హౌస్ హెల్డ్ డేటాను కూడా పక్కాగా జియో కోఆర్డినేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. మనమిత్ర వాట్సాప్ గ్రూపు ద్వారా 161 పౌర సేవలను అందించేందుకు సచివాలయం సిబ్బంది సమాయత్తం కావాలన్నారు. ప్రతి సెక్రటేరియట్ నుండి ఒక సర్వీస్ అన్న వాట్సాప్ ద్వారా అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు మన మిత్ర వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసిందని అధికారులందరూ సమర్థవంతంగా పనిచేస్తూ ముమ్మర సేవలను అందించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఈ – శ్రామ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ నిమిత్తం 7 లక్షల లక్ష్యాన్ని కేటాయించిందని వచ్చే సోమవారం లోగా 2 లక్షల కార్మికులను నమోదు



చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం 2,156 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించారని ఈమేరకు అర్హులైన వ్యక్తులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.
జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రెవెన్యూ, రీసర్వే కు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.
1)నంద్యాల పట్టణ వాస్తవ్యురాలు పద్మావతమ్మ పట్టణ శివారు ప్రాంతంలోని ఉడుమాలుపురం గ్రామంలో సర్వే నంబర్ 532/3 ప్లాట్ నెం. 185 నివేశిన ఇంటి స్థల పట్టాను మేదరి సంఘం సభ్యులు బెదిరించి తీసుకెళ్లారని సంబంధిత పట్టాను తనకు ఇప్పించవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)రుద్రవరం మండలానికి చెందిన రవి కుమార్ తన తండ్రిని 2019లో బోయ రాంపుల్లయ్య అనే వ్యక్తి దాడి చేసి కులం పేరుతో అవమానించాడని అతనిపై పోలీస్ కేస్ ఫైల్ చేసామని అయినప్పటికీ 2023లో మా తండ్రి గారిని హత్య చేశారు. చట్ట ప్రకారం మాకు రావాల్సిన పరిహారం, ఉద్యోగం, పెన్షన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
3)నంద్యాల మండలం ఎన్.కొత్తపల్లి గ్రామ వాస్తవ్యుడు శివ ప్రసాద్ రెడ్డికి సర్వే నంబర్ 1371/3 లో కొంతమేర స్థలం ఎన్ హెచ్ 167 హైవే కు వెళ్లినదని సంబంధిత స్థలం వక్ఫ్ బోర్డులో ఉన్న కారణంగా నష్టపరిహారం అందలేదని వక్ఫ్ బోర్డు నుండి తొలగిస్తే 167 హైవే వారు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 198 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# నులి పురుగుల నివారణ మాత్రలను మింగించండి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణీయా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 03:
జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా నులిపురుగుల నివారణ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. 1663 అంగన్వాడీ కేంద్రాలు, 1957 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ 400 గ్రాముల మాత్రలను మింగించాలని కలెక్టర్ సూచించారు. నులిపురుగుల వల్ల జీర్ణాశయంలో కలిగే అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా ఆడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలలో వచ్చే రక్తహీనతకు ప్రధాన కారణం నులి పురుగులేనని వీటి నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నులిపురుగుల నివారణపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఎంహెచ్వో డా. వెంకటరమణ, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. కాంతారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ స్కాలర్షిప్లను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:నంద్యాలలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా అధ్యక్షతన జరిగిన మలబార్ గోల్డ్ స్కాలర్ షిప్ లా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి సబిహా, నంద్యాల ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శ్రీమతి బి సునీత మరియు ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజాద్ సిద్ధికి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మలబార్ ట్రస్ట్ వారు 21 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున స్కాలర్షిప్ల ఇవ్వడం జరిగిందని దాదాపు రెండు లక్షల రూపాయలు విద్యార్థులకు అందజేశారు ఇది చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులకు కళాశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఫిరోజ్ గారు హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థినులకు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబినేజర్, వేణు, నాగేశ్వరరావు, రవి, గోవిందు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 03:
ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిఐఈఓ సునీత, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ లకు డిప్యూటీ తాసిల్దారులను కేటాయించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న 64 పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్హెచ్ఓ ను ఆదేశించారు. సంబంధిత పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 14,274 మంది జనరల్ విద్యార్థులు, 1418 ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 15,692 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ కు సంబంధించి 12,271 మంది జనరల్ విద్యార్థులు, 1129 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 13,400 విద్యార్థులు హాజరవుతున్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, తాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించడంతోపాటు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 5 నుండి 20 వ తేదీ వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు నిర్ణీత వ్యవధిలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపాలలో జిరాక్స్ మిషన్లను మూసి వేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీసీ సంక్షేమ భవనాలకు స్థలం కేటాయించాలని మంత్రి సవితమ్మకు వినతి పత్రం

### -ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శివన్న.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 03:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో మరియు డివిజన్ కేంద్రాల్లో బీసీ సంక్షేమ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించి,భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మకు సోమవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శివన్న,నంద్యాల , కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగశేషు యాదవ్,కొత్తపల్లి దేవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి సవితమ్మ స్పందిస్తూ అతి త్వరలో 26 జిల్లా కేంద్రాల్లో బీసీ



భవనాలకు స్థలం ఏర్పాటు చేయుటకు త్వరలోనే ముఖ్యమంత్రితో సంప్రదించి అన్ని జిల్లాల కలెక్టర్లకు బీసీ భవన్ స్థల సేకరణ కోసం ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.అంతేకాకుండా రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా డివిజన్ కేంద్రాల్లో కూడా స్థలం పరిశీలిస్తామని హామీ ఇవ్వడడం జరిగిందని అన్నారు.ఈ విషయంపై బిసి సంక్షేమ సంఘం నాయకులు మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి సెపక్తక్రా పోటీలు



ఆంధ్ర ప్రగతి
నంద్యాల ఫిబ్రవరి 03:
నంద్యాల పట్టణంలో రామకృష్ణ పీజీ కళాశాల నందు జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీలు క్రీడా భారతి గౌరవ అధ్యక్షులు శ్రీ రామకృష్ణ రెడ్డి మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ నిమ్మకాయల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ఎండి ఫిరోజ్ మరియు విశిష్ట అతిథులుగా క్రీడాభారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ రెడ్డి శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల డైరెక్టర్ శ్రీ హేమంత్ రెడ్డి శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రవి కృష్ణ డాక్టర్ మధుసూదన్ శ్యాంసుందర్ గుప్త మల్లికార్జున సుబ్బారెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏపీ రెడ్డి నవనంది స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ 28 జూనియర్ నేషనల్ సెపక్తక్రా గేమ్ నంద్యాలలో ఆడడం చాలా సంతోషంగా ఉందని ఓటమి గెలుపులు సహజమని ఓడినవారు మళ్లీ ఆటను బాగా నేర్చుకొని మళ్లీ ఆడి గెలవాలని అంతేగాని ఓడిపోయామని డీలపడకూడదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు అందరికీ అదేవిధంగా ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో క్రీడలకు సంబంధించి ఎటువంటి సౌకర్యాలైన ఏర్పాటు చేయడానికి తెలుగుదేశం పార్టీ తరపున సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెపక్తక్రా రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు క్రీడాభారతి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివరాం రెడ్డి ఫిజికల్ డైరెక్టర్లు గోపి నాయక్ విశ్వనాథ్ భరత్ రెడ్డి దేవేంద్ర ఓబులేసు భుజంగరావు ప్రైవేట్ ఉపాధ్యాయులు క్రీడా భారతి సభ్యులు సుబ్బారెడ్డి శివుడుఫెడరేషన్ సెక్రటరీలు రాష్ట్ర టీం మేనేజర్స్ కోచేస్ పాల్గొన్నారు.







# ఫిబ్రవరి 6 న న్యాయశాఖ పై సమీక్ష..!

### -రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 3:
రాష్ట్రంలో న్యాయశాఖకు సంబంధించిన పాలనాపరమైన వివిధ అంశాలపై ఈనెల 6వ తేదీన సమీక్ష చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయంలోని న్యాయశాఖ పేషీ కార్యాలయంలో న్యాయ శాఖ కార్యదర్శి తో వివిధ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కర్నూలులో ఏర్పాటు చేయబోయే హైకోర్టు బెంచి ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ విషయం పై కూడా న్యాయశాఖ కార్యదర్శితో చర్చించడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

# ఈ నెల 6న హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు రాక.

### -న్యాయ శాఖా మరియు మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
నంద్యాల త్వరితగతిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6 వ తేదీన హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నట్టు మంత్రి ఫరూక్ చెప్పారు. కర్నూలు మండలం దిన్నె దేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి ఫరూక్ వెల్లడించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నన్నూరు గ్రామంలో స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించండి.

## -సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్.



ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు ఫిబ్రవరి 03:
 నన్నూరు గ్రామ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎస్ మధుసూదన్ ఆధ్వర్యంలో నన్నూరు గ్రామ సచివాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల కమిటీ సభ్యులు మల్లేష్ పార్టీ సభ్యులు దానమయ్య బొజ్జన్న సిద్దయ్య వెంకటేశ్వర్లు బషీర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ నన్నూరు గ్రామంలో గత అనేక రోజులుగా సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఏరియాలో మురికి కాలువలు లేవని దీనివల్ల మురికి నీళ్లు వర్షపు నీరు పోవడానికి లేక నిలువ ఉంటున్నాయని దీనివల్ల రోగాల వాడిన పడుతున్నారని అదేవిధంగా ఎస్సీ బీసీ మైనార్టీ స్మశాన వాటికల లో కంప చెట్లు ముళ్లపొదలు విపరీతంగా పెరిగి శవాలను తీసుకపోలేని స్థితికి చేరాయని కాంపౌండ్ వాల్ లేక కబ్జాలకు గురవుతున్నాయని మరియు బైరెడ్డి కాలనీలో త్రాగునీరు సక్రమంగా రావడం లేదని అదే కాలనీలో ప్రాథమిక స్కూలు కాంపౌండ్ వాల్ లేక చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బడిలోనికి పశువులు పందులు విషసర్పాలు వస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో అనేకసార్లు గ్రామ మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మరియు గ్రామ సచివాలయ అధికారులు మండల అధికారులు స్పందించి తక్షణమే గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామ ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు శ్రీనివాసులు హుస్సేన్ లక్ష్మన్న మౌలాలి వలి షా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రైతు సమస్యల పరిష్కారం కొరకై 48 గంటల దీక్షలనుజయప్రదం చేయండి.



 ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 03:మండల పరిధిలోని ఈనెల 10 11 తేదీల లో విద్యారంగ, ప్రజా, రైతు, సమస్యల పరిష్కారం కొరకై రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూలు నందు విద్యార్థులతో కలిసి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కె. అరుణ్ కుమార్, సమాజ్వాది పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పి. శివ కృష్ణ యాదవ్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నంద్యాల జిల్లా అధ్యక్షులు వనం వెంకటాద్రి లు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి స్థలం లేకపోవడం, విద్యార్థులకు సరైన తరగతులు లేకపోవడం వలన విద్యార్థిని విద్యార్థులు చదువు మీద ఏకాగ్రత లేక ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరియు సుగాలి మెట్ట నందు ఏర్పాటుచేసిన ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజీకి కాంపౌండ్ వాల్ లేక అక్కడే హాస్టల్ ఉన్నందువల్ల హాస్టల్లో ఉంటున్న విద్యార్థినిలు అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే కేజీబీవీ పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేదు, వీటన్నింటినీ వెంట నిర్మాణం చేపట్టాలని మరియు పాణ్యం బస్టాండ్ సమీపన ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అక్కడ సౌశాలయం ఏర్పాటు చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు, రైతులకు మార్కెట్ యార్డ్ నందు మార్క్ పేడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు పంటలు అమ్ముకునే విధంగా సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలి.

## -ఇన్చార్జి నాగేంద్రుడు యాదవ్



 ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:నంద్యాల జిల్లా హెడ్ కోటర్స్ లో బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల ఇన్చార్జి నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.బీసీ నాయకులు మాట్లాడుతూ 2018 లోని జీవో ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి జిల్లాలోని 50 సెంట్లు స్థలంలో బీసీ భవన నిర్మాణానికి ఐదు కోట్లు కేటాయించారు అదేవిధంగా కొత్తగా ఏర్పడిన నంద్యాల జిల్లా కూడా బీసీ భవనమును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నంద్యాల హెడ్ కోటర్స్ లో విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీల కోసం 890 కోట్లు కేటాయించినందుకు చంద్రబాబు గారికి హర్షం వ్యక్తం చేశారు. కావున బీసీల స్వయం ఉపాధి పథకం7వ తేదీ లోపల ప్రతి ఒక బీసీలు ఆన్లైన్ చేసుకొని పథకాలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రతి గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేసి చైతన్య పరచాలని ఆయన ప్రసంగించారు. నంద్యాల బీసీ సంఘం నాయకులు రాము మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో బీసీ భవనం నిర్మించాలని గ్రామాలలో జీవోను తాలూకా గ్రామాలలో నిర్మించాలని బీసీ భవనాలను నిర్మించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచి మనసు చాటుకున్న

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03: నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే, రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన మంచి మనసును చాటుకున్నారు. గోస్పాడు మండలంలో 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా జూలపల్లి గ్రామానికి వెళ్లిన ఫరూక్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. అదే గ్రామంలో ఐనాబి అనే మహిళ టి హోటల్ నిర్వహిస్తూ జీవనోపాధి సాగించేది. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఫరూక్ హైనాబీ వద్ద టీ తాగి కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో ఆమె తన బాధను ఎన్నికల ప్రచారంకి వెళ్లిన ఫరూక్ కు విన్నవించింది. తనను ఎన్నికల్లో గెలిపిస్తే నీ నీకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు తాను కృషి చేస్తానని గతంలో హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు మంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని ప్రత్యేకంగా గుర్తుపెట్టుకుని జూలేపల్లె గ్రామానికి వెళ్ళి టీ వ్యాపారం చేసుకున్న జీవిస్తున్న హైనా బిని ప్రత్యేకంగా కలిశారు. తాను ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆమెకు ఇచ్చిన హామీ మేరకు అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టి తన ఉదాసీనతను చాటుకున్నాడు. అయితే ఈ క్రమంలో వాహనాలు ఒక్కసారిగా తన టీ కొట్టు ముందు వచ్చి నిలవడంతో ఒక్కసారిగా అవాక్కయింది. ఇక్కడ ఇన్ని వాహలేని ఏంటబ్బా అని చూసేలోపు మంత్రి ఫరూక్ కార్లోంచి ఆమెను తన వద్దకు పిలిపించుకొని ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. ఈ క్రమంలో తనకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటనను చూస్తున్న స్థానికులందరూ ఒక్కసారిగా ఆలోచనలు పడ్డారు. ఇదేంటి అబ్బా ఒక టీ వ్యాపారి వద్దకు మంత్రి ఫరూక్ వచ్చి అధికారులను ఆదేశించమని చర్చించుకోవడం ఆరంభమైంది. ఇందుకు తాను గతంలో ఇచ్చిన హామీనే ప్రధాన కారణంగా చర్చ సాగడంతో ఈ సంఘటన నంద్యాల నియోజకవర్గంలో ఒక హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి నాయకుడు నంద్యాల నియోజకవర్గంలోనే ఉండడంతో తమకు ఎంతో ప్రయోజనం ఉంటుందని నంద్యాల నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలుగా బాగుపడతారని చర్చించుకుంటున్నారు.

# గీత కులాల మద్యం దుకాణాలు కేటాయింపు

## -దరఖాస్తుల చేసుకునే విధానము మీద గీత కులాల వారితో సమావేశం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
ఫిబ్రవరి మూడో తేదీ సోమవారం నాడు నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో ఈ రోజు గీత కులాల మద్యం దుకాణాలు కేటాయింపు, దరఖాస్తుల చేసుకునే విధానము మీద గీత కులాల వారితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గీత కులాల వారికి నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో "ఈడిగ" కులస్తులకు ఒక మద్యం దుకాణము కేటాయించారు..
ఒక్కో అప్లికేషన్ ఫీజు రూ. 2 లక్షలు, లైసెన్సు ఫీజులో సగం మాత్రమే చెల్లించేలా వెసలుబాటు కల్పించారు.
2024-25 సంవత్సరానికి రూ.21,66,667
2025-26 సంవత్సరానికి రూ. 35,75,000 లైసెన్సు ఫీజుగా నిర్ణయించారు.



ఒక వ్యక్తి ఒక దుకాణానికి ఎన్ని దరఖాస్తులు చేసుకోవచ్చు. ఒక వ్యక్తికి ఒక దుకాణము మాత్రమే కేటాయిస్తారు. కేటాయించిన గీత కులాల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 05.02.2025 సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే. దరఖాస్తు చేయదలచిన వారు కుల ధ్రువీకరణ ఈడిగ కులస్తులు ఈడిగ అని, గౌడ కులస్తులు గౌడ అని మాత్రమే కుల ధ్రువీకరణ పత్రము పొందవలెను. కుల ధృవీకరణ పత్రము పొందడములో ఏదైనా సమస్యలున్నా, దరఖాస్తులు చేయడం లో ఏదైనా సమస్యలు ఉన్నా నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ చరవాణి: 8008828467 వారికి, నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి చరవాణి: 9440902586 వారికి సంప్రదించ చేయవచ్చు..
ఎవరి ప్రలోభాలకు, ఎవరైనా బెదిరింపులకు భయపడకుండా నిర్భయంగా దరఖాస్తులు సమర్పించాలి అని సమావేశంలో వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి , సిబ్బంది, వివిధ మండలాల కల్లు గీత కులాల వ్యక్తులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్ల పంపిణీ.

## -శారీరక దివ్యాంగునికి చక్రాల కుర్చీ సహకారం.

## -దివ్యాంగుల సంక్షేమానికి సహకరిస్తాం: వైద్యులు హరినాద్ రెడ్డి, విజయభాస్కర రెడ్డి, అనిల్ కుమార్.





ఆంధ్ర ప్రగతి అందాల ఫిబ్రవరి 03:
 నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, సెయింట్ ఆన్స్ మానసిక దివ్యాంగుల కేంద్రంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో 70 మంది మానసిక దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్లు పంపిణీ చేయడం జరిగింది.నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుడు మేడ చంద్రశేఖర్ సౌజన్యంతో రెండు కాళ్లు పనిచేయని శారీరక దివ్యాంగునికి అయిదు వేల రూపాయల విలువచేసే చక్రాల కుర్చీ అందజేయడం జరిగింది. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ హరినాథ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు పాల్గొని దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా అనేక సంవత్సరాలుగా దివ్యాంగుల సంక్షేమానికి సహకరిస్తున్న వైద్యులు హరినాథ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ లను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం చేసే కార్యక్రమాలకు నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సభ్యులు నిరంతర సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. వైద్యులు హరినాద్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా దివ్యాంగుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు.
 మానసిక దివ్యాంగ బాలల పాటలు ఆహుతలను అలరించాయి.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ మానసిక దివ్యాంగుల కేంద్ర నిర్వాహకులు సిస్టర్ రీనా జోస్, సిస్టర్ జోసెఫ్ రాణి, సిస్టర్ స్వప్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో వైభవంగా వసంత పంచమి వేడుకలు.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03:
 నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో సోమవారము వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమములను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మణాచారి,కార్తీక్, ఫణీంద్ర పూజారులచేత మొదటిగా సరస్వతీ లక్ష్మీ గణపతి హోమం కూడా చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ సరస్వతీ దేవి జన్మదినమైన మాఘ శుద్ధ పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించడం వలన చిన్నారులకు సకల విద్యలు ప్రాప్తిస్తాయని మన నమ్మకం. మా బాల అకాడమీ పాఠశాలలో ప్రతి సంవత్సరము ఆనవాయితీగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నాము. భగవంతుని దీవెనలు మెండుగా అందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఇటువంటి దీవెనకరమైన కార్యక్రమమును ఏర్పాటు చేసినందుకు పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదములను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 ఫిబ్రవరి 2025

# స్మార్ట్ మీటర్ల విద్యుత్ షాక్ నుంచి ప్రజలకు విముక్తి కలిగించండి.

## -స్మార్ట్ మీటర్ల బిగింపు పై ప్రభుత్వం పునరాలోచించుకోవాలి.

ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03: నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వలన చాలామంది ప్రజలు ముఖ్యంగా వ్యాపార వర్గాలు మరియు దుకాణ సముదాయాలు చాలావరకు ఎక్కువగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వాపోతున్నారు. మరీ ముఖ్యంగా ఎక్కువగా కరెంటు వాడేవారు మరియు చిన్న పరిశ్రమలకు చెందిన వారు ఈ స్మార్ట్ మీటర్ల వినియోగం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు గతంలో తక్కువగా వచ్చేవని కానీ స్మార్ట్ మీటర్లు బిగించిన




తర్వాత గతంలో కంటే ఎక్కువగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని ప్రజల నుంచి అనేక వినతులు, అనుమానాలు వస్తున్నాయని ప్రభుత్వం దీనిపై ఒకసారి పునరాలోచించి ప్రజలకు ఇబ్బంది పెట్టే ఎటువంటి చర్యలు కూడా తీసుకోకూడదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నంద్యాల అసెంబ్లీ కోశాధికారి వి హనీఫ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ విద్యుత్ అధికారులు వెంటనే దీనిలో కలుగజేసుకొని స్మార్ట్ మీటర్ల మీద ఉండే అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని మరియు ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలు కూడా విద్యుత్ అధికారులు తీసుకోకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పత్రికా సమావేశం లో నంద్యాల అసెంబ్లీ నాయకులు ఫాజిల్ దేశాయ్, సుల్తాన్, మజీద్ ఖాన్ ,అబ్దుల్ కలాం, టీ కరిముల్లా ,షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి అందాల ఫిబ్రవరి 03: నంద్యాల పట్టణంలోని నడిగడలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినమైన వసంత పంచమిని పురస్కరించుకొని చిన్న పిల్లలకు చక్కని విద్యా బుధ్ధులను కలిగించే సరస్వతి దేవిని పూలు,ధూప,దీప నైవేద్యాలతో పూజించు కొని ఆ సరస్వతి దేవి దీవెనలు పిల్లలందరిపై కలగాలని ముందుగా బీజాక్షరాలను పిల్లలచేత దిద్దించి ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ హలిమ పర్ల



మాట్లాడుతు పిల్లలందరు మంచి చదును అభ్యసించి మంచి విద్యాబుద్ధులతో భవిష్యత్తులో ఉన్నతమైన వారిగా సమాజానికి సేవ చేసె వారాలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో స్థానిక శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం అర్చకులు గుండంపాటి వేణుగోపాల శర్మ సరస్వతి దేవి పూజ నిర్వహించి పిల్లలందరిచే ఓంకారము రాయిస్తూ అక్షరాభ్యాసం గావించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందము, పాల్గొన్నారు.

## తెలుగు గంగ ప్రాజెక్ట్ ఛైర్మన్ నూతన కార్యాలయంను

# ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03: నంద్యాల పట్టణంలోని తెలుగు గంగ ఆఫీసులో నూతనంగా తెలుగు గంగ ప్రాజెక్ట్ చైర్మన్గా నియమితులైన సంజీవ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు నూతన కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు.
అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మీడియాతో మాట్లాడుతూ తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ గా ఎన్నికైన సంజీవ్ కుమార్కి అభినందనలు తెలియజేశారు. రైతులందరూ చైర్మన్ కి సహకరించాలని తెలిపారు.
తెలుగు గంగ కేసీ కెనాల్ రైతులందరి తరఫున సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు చెప్పారు. ఆళ్లగడ్డ ఆయకట్టు 60 వేల ఎకరాల ఉంది అని, ఇంకా పెంచుకునే అవకాశం కూడా చాలా ఉందని, కళ్ళముందే నీరు



వెళ్తున్నా రైతులు వాడుకోలేని దుస్థితిలో ఉండేవారన్నారు. చాలా సార్లు గత ప్రభుత్వంలో నేను రైతుల కోసం పోరాటం చేయడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. తెలుగు గంగ రావడానికి కారణమైన ముఖ్య కారకుడైన మాజీ సియం స్వర్గీయ ఎన్టీ రామారావుకు ధన్యవాదాలు తెలియజేయాలన్నారు. మా ప్రాంతంలో ఈ తెలుగంగ రాకుంటే, అలాగే ఫ్యాక్షన్ లోనే ఉండేవారని, నేడు తెలుగంగ వల్ల అందరూ రైతుల్లాగా మారి సంతోషంగా ఉన్నారన్నారు. తెలుగు



గంగ కింద ఉన్న రైతులందరికీ. డీసీలు డైరెక్టర్లు చైర్మన్ తెలుగంగ సంబంధించిన అధికారులు కానీ ప్రతి ఒక్కరూ రైతులకు సహకరించి వాళ్లకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రైతులను పట్టించుకునే నాధుడే లేదని, రైతు చనిపోయిన కూడా ఏ రోజు రైతుల ఇబ్బందుల గురించి గత వైసిపి ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్నారు.

# వృద్ధులకు,విలేకరులకు,కళాకారులకు

# రైల్వే చార్జీలో 50% రాయితీని పునరుద్ధరించాలి

## వికలాంగులకు జబ్బు పడ్డవారికి తమ వెంట రైల్లో ఒకరికి ఉచిత ప్రయాణం కల్పించాలి

**కర్నూలుఫిబ్రవరి 3** ఆంధ్ర ప్రగతి :
వృద్ధులకు, విలేకరులకు, కళాకారులకు రైల్వే చార్జీలో గతంలో ఇస్తున్న 50% రాయితీని పునరుద్ధరించాలనీ.. వికలాంగులకు, జబ్బుతో పడ్డవారికి తమతో పాటు మరొక సహాయ కారికి ఉచిత ప్రయాణం కల్పించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ ఎస్ సర్ఫుద్దీన్, బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మహేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు గోరంట్లప్ప, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి టీ మద్దిలేటి రైల్వే శాఖను కోరారు. ఈరోజు ఉదయం రైల్వే స్టేషన్ ఎదుట బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం యాకోబ్ అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగు, పత్రికా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కాలనీలా అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు రవాణా ప్రయాణం ఖర్చుతో పాటు శ్రమతో కూడుకున్నదని, రైల్వే ప్రయాణం సులభంగా ఉంటుందన్నారు.60 ఏళ్లు నిండిన వృద్ధులు ఇతరులపై ఆధారపడకుండా 50 శాతం చార్జీతో బంధుమిత్రుల దగ్గరికి వెళ్లేవారు. విలేకరులు పలు ప్రాంతాల్లో తిరిగి వ్యవస్థలో ఉండే లోపాలు,ప్రజల సమస్యలను సేకరించి ప్రభుత్వానికి ప్రజల దృష్టికి తెచ్చేవారన్నారు. కళాకారులు వివిధ ప్రాంతాల్లో శిక్షణ పొందడం,ఉచిత ప్రదర్శనలు ఇచ్చేవారని అన్నారు. అనారోగ్యంతో ఉన్నవారు దూర



ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేసుకునే వారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో రైల్వే ఛార్జీలో ఇస్తున్న రాయితీలను రద్దు చేసి.. వృద్ధులకు వికలాంగులకు విలేకరులకు కళాకారులకు జబ్బు పడ్డ వారికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అధానీ,అంబానీ లాంటి బహుళజాతి సంస్థలకు 15 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు రద్దు చేయడంతో పాటు అనేక రాయితీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వానికి వృద్ధులు వికలాంగులు విలేకరులు కళాకారులు జబ్బు పడ్డవారికి ఇచ్చే రాయితీలు బరువయ్యాయా? అని ప్రశ్నించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గతంలో ఇచ్చిన రైల్వే చార్జీలో రాయతీలన్నీ పునరుద్ధరించడంతో పాటు వికలాంగులకు,జబ్బున పడ్డ వారికి వారితో పాటు వారి వెంట మరొకరికి ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం రైల్వే మాస్టర్ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ శాఖల పెన్షనర్స్ మద్దిలేటి, చంద్రశేఖర్, పాపయ్య, బి నాగేంద్ర, రిటైర్డ్ డి.ఎస్.పి పాపారావు, గోపీనాథ్, వెంకట నర్సు పీటర్, పత్రికా రంగం నుండి ఇసుప్ ఖాన్, అంజి,వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, ఉస్మాన్ భాష, యూనూస్, వర్మ, రమణ గౌడ్, చిన్న భాష, సర్దార్, శంకర్ రెడ్డి,అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు రేంజ్ డిఐజి మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ

**కర్నూలు ఫిబ్రవరి 3** ఆంధ్ర ప్రగతి :
కర్నూలు జిల్లా నూతన ఎస్పీ భాద్యతలు స్వీకరించిన సంధర్భంగా శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.



## రాష్ట్రస్థాయి వృషభ రాజముల

# బల ప్రదర్శనకు రంగం సిద్ధం



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 03: మహానంది క్షేత్రంలో రాష్ట్రస్థాయి వృషభరాజముల బల ప్రదర్శనకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈనెల 27న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా వృషభ రాజముల బల ప్రదర్శన ప్రారంభించనున్నారు . ఏపీ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ వృషభరాజములు పోటీల్లో పాల్గొన్న ఉన్నాయి. ఈ సందర్భంగా ఇప్పటికే క్షేత్రంలో బల ప్రదర్శన నిర్వహించే ప్రాంగణాన్ని శుభ్రం చేయడంతో పాటు అందుకు తగ్గ ఏర్పాట్లను మండల టిడిపి నాయకులు చేపట్టారు.ఈ ఏర్పాట్లలో టిడిపి నాయకులు ఉల్లి మధు, గోపవరం క్రాంతి కుమార్ యాదవ్, నరాల చంద్ర మౌలేశ్వర్ రెడ్డి, నందిపల్లి మహేశ్వర్ రెడ్డి, గాజులపల్లి ఆర్ఎస్ శ్రీను తదితరులు పాల్గొని పర్యవేక్షిస్తున్నారు.

## ప్రవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల

# ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుడ్డా, రాష్ట్ర క్రీడ శాప్ చైర్మన్ రవిలకు సత్కారం

ఆంధ్ర ప్రగతి ఆత్మకూర్ ఫిబ్రవరి 03: ఆత్మకూరు పట్టణం ప్రవేట్ పిఈటి పుల్లయ్య మాట్లాడుతూ జనవరి 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ , నంద్యాల, ఆత్మకూరు, కెవికె స్టేడియాలలో ప్రదర్శించారు, ఆత్మకూరు కెవికె స్టేడియంలో రాష్ట్ర క్రీడ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు పీఈటి పుల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు కి శాలువా పూల గజమాల



జ్ఞాపికలు అందజేసి పీ ఈ టీ పుల్లయ్య ఘనంగా సత్కరించారు. ద్వారా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడలను అభివృద్ధి చేస్తూ క్రీడాకారులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేలా చేయడమే తన లక్ష్యం అని శ్రీశైలం నియోజకవర్గం బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర క్రీడ శాప్ చైర్మన్ అని మినీ రవి నాయుడు కె వి కే స్టేడియాలలో ప్రదర్శించడంతో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలను అందుబాటులో తీసుకురావాలని క్రీడాకారులకు క్రీడలలో బలోపేతనం చేస్తూ రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీఠం వేస్తామని రాష్ట్ర క్రీడా శాప్ చైర్మన్ అన్ని మినీ రవి నాయుడు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ప్రభుత్వ మరియు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్మ్ మున్నా, ప్రవేట్ పీఈటీలకు క్రీడాకారులతో అనిమిని రవి నాయుడు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ పిఈటి పుల్లయ్య శ్రీశైలం నియోజకవర్గం బుడ్డ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర క్రీడ శాప్ చైర్మన్ అని మినీ రవి నాయుడును ఘనంగా సత్కరించడంతో పి ఈ టి పుల్లయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ స్పోర్ట్స్ అధికారి ఎం ఎన్ బి రాజు ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్లు దేవానంద్, చంద్రశేఖర్, శంకర్, సుదర్శన్, సీనియర్ క్రీడాకారులు మహబూబ్, వెంకటేశ్వర్ గౌడ్, ప్రవేట్ పీఈటీలు హరి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్.

## -ఫిబ్రవరి 5న బడ్జెట్ కు నిరసనగా బడ్జెట్ ప్రతులు దగ్ధం




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఫిబ్రవరి 3 దేశంలో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ కార్మికులకు కర్షకులకు యువతకు నిరాశపరిచే విధంగా ఉందని ఇది కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు విమర్శించారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలకు వ్యతిరేకంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు గతేడాది 8600 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది 50% తగ్గించారని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడిందని అత్యంత కీలకంగా ఉన్న ఎల్ఐసి లో ఆహ్వానించడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ వల్ల దేశంలో 57 కోట్ల మంది కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, లాంటి హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు తీవ్ర నిరాశగా ఈ బడ్జెట్ ఉందన్నారు.కార్పొరేట్ శక్తులు మార్కెట్ పై గుత్తాధిపత్యం చెలాయించేందుకు అవకాశం కల్పించి ధనవంతులను మరింత ధనవంతులనుగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందన్నారు. ఈ బడ్జెట్ కు నిరసనగా ఫిబ్రవరి 5న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలనీ వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సులోచనమ్మ, హరినాథ్, నాగేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమానికి 95 ఫిర్యాదులు.

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03: నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు




తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు

# శాంతినికేతన్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 03: నంద్యాల పట్టణం లో క్రాంతినగర్ నందు శాంతినికేతన్ సి.బి.ఎస్ పాఠశాల నందు హంస వాహిని, విద్యాప్రదాయినీ, జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన 'వసంత పంచమి' వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ సతీమణి రమ్య రెడ్డి ఈ సందర్భంగా నూతనంగా విద్యనభ్యసించుటకు పాఠశాలకు విచ్చేసిన చిన్నారులకు పలక,బలపం పట్టి అక్షరాభ్యాసం చేయించారు. అలాగే వసంత పంచమి వేడుక గురించి మరియు విశిష్టతను గురించి చక్కగా వివరించారు. ఈ వసంత పంచమి నాడు బాసర, కొలనుభారతి వంటి క్షేత్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ వసంత పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినట్లయితే వారు వాక్శుద్ధి,సత్ప్రవర్తన కలిగి గొప్పవారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వసంత పంచమి వేడుకలను విజయవంతం చేశారు.

# డోన్ సివిల్ సప్లై రైస్ గో డౌన్ ఇన్చార్జి ను తక్షణమే సస్పెండ్ చేయాలి.




ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 03: సర్వజన విద్యార్థి యువజన సమాఖ్య వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాసి పోగుల శివశంకర్ ఆధ్వర్యంలో డోన్ డివిజన్ ఆర్డీవో నరసింహులు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ డోన్ పట్టణ ప్రాంతం సమీపంలో ఉన్న సివిల్ సప్లై రైస్ గోడౌన్ నుండి వివిధ పట్టణ గ్రామీణ ప్రాంతాల. రేషన్ డీలర్లు. అంగన్వాడి. హాస్టల్ కు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు. ప్రభుత్వం బియ్యం సరఫరా చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంచికి 50 కేజీలు నియమించింది. అయితే ఒక్క సంచికి మూడు నుంచి ఐదు కేజీలు తక్కువ వస్తున్నాయి. మరియు ప్రతి నెల ప్రతి గ్రామంలో ఉన్న డీలర్ ప్రతి పట్టణంలో ఉన్న డీలర్. ప్రతి హాస్టల్ వార్డెన్.ప్రతి నెల మామూలు బియ్యం ఒకటి రెండు బియ్యం సంచులు ఇవ్వాల్సిందే. ఇవ్వకపోతే అధికారులను పంపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రతి చంచికి మూడు మంచి ఐదు కేజీలు తీసి అధికారులను వారికి వినని వ్యక్తుల దగ్గర పంపించి ఇబ్బందులకు గురి చేయడం. ఇవన్నీ సివిల్ సప్లై బియ్యం గోడెన్ ఇన్చార్జి చంద్రశేఖర్ సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో అక్కడ పని చేసే వారిదే పెత్తనం చెలాయిస్తున్నారు. ఇవన్నీ ఇన్చార్జి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. డోన్ డివిజన్ ఆర్డీవో డోన్ మండల ఎమ్మార్వో తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని. లేని పక్షంలో కలెక్టర్ ఆఫీస్ ఎదుట భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతాం. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. బాబు కుమార్. శివపాల్గొన్నారు.

### రథ సప్తమి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో

# సామూహిక సూర్య నమస్కారాలు.

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే




ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 03: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం 8-00 గంటలకు సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాఠశాల యాజమాన్యం టి. శ్రావ్యలక్ష్మీ, ఎస్.బి.కార్తిక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి, దేహం పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 3:ఫిబ్రవరి 4వ తేదీ సోమవారం నాడు వసంత పంచమి సందర్భంగా న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పుస్తకాలను సరస్వతి దేవి పాదాల చెంత ఉంచి, శ్రద్ధాసక్తులతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకుల సహకారంతో విద్యార్థిని, విద్యార్థులు సరస్వతి దేవి బొమ్మలను అందంగా, వైవిధ్యం గా చిత్రీకరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అద్భుతంగా సరస్వతీదేవి బొమ్మను చిత్రీకరించిన విద్యార్థినీలు ఎం మౌనిక మరియు సి సునందిత లను బహుమతులతో సత్కరించారు.

# బడ్జెట్‌లో ఎపి పేరు లేకుంటే నిధులు రానట్లు కాదు

### అనేక పథకాలకు నేరుగా నిధులు విడుదలవుతున్నాయి -మీడియా సమావేశంలో చంద్రబాబు వవరణ



న్యూఢిల్లీ,,ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : కేంద్ర బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావించలేదన్న విమర్శలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. 'కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉందని అన్నారు. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం' అని చంద్రబాబు తెలిపారు. సోమవారం ఆయ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు మార్మోగుతోందన్నారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బ్జడెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు. సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. దిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి దిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. దిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు.

సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది. అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యత పెంచండి

### గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యం -యాజమాన్యాలకు మంత్రి లోకేశ్ సూచన




అమరావతిఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున... ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే రూ.571.96 కోట్లు విడుదల చేశామని.. రెండు, మూడు రోజుల్లో మిగిలిన రూ.216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. చర్చలు, సంప్రదింపుల ద్వారానే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఔజీసజీ ఒనీ।బఠ) స్పష్టం చేశారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్‌తో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజినీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులను సవరించాలని విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

## పరిశీలనలో ఉందన్న మంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి :ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందనికేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు.

సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ఎ÷-లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

# జనసేన కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

### భూకబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ

గుంటూరుఫిబ్రవరి 3 ఆంధ్ర ప్రగతి : మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి జనవాణి కార్యక్రమం నిర్వహించారు.. భూ కబ్జాలు, ఆక్రమణలపై జనవాణికి ఫిర్యాదులు వెల్లువలా వచ్చినట్టు జనసేన ప్రకటించింది.. అయితే, వైసీపీ నేతల దందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నట్టు చెబుతున్నారు.. మరీ ముఖ్యంగా రాయలసీమ జిల్లాల నుంచి భూబాధితులు క్యూ కడుతున్నారని జనసేన తెలిపింది.. ఈరోజు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనసేన జనవాణి కార్యక్రమం నిర్వహిస్తోంది.. భూ ఆక్రమణలు, రికార్డుల తారుమారుపై కూడా ఫిర్యాదు అందాయి.. భూ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువలా వచ్చి పడుతున్నట్టు వెల్లడించారు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని వెనామపాలెంలో తమకు వారసత్వంగా వచ్చిన ఐదు ఎకరాల భూమిలో దూడల వెంకయ్య అనే వ్యక్తి వైసీపీ నేతల అండతో రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారని.. మా భూమిని ఎ÷-లాట్లుగా మార్చేసి దొంగ డాక్యుమెంట్లతో 60 మందికి విక్రయించారని చంద్రకళ అనే మహిళ ఫిర్యాదు చేసింది.. ఇక, కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన సామేల్ తన తండ్రికి బ్రిటీష్ వారు ఇనాంగా ఇచ్చిన 12 ఎకరాల భూమిని గత ప్రభుత్వ హయాంలో హస్సేన్ రెడ్డి, టంగుటూరు రామిరెడ్డితో పాటు మరో నలుగురు కలిసి ఆక్రమించారంటూ జనవాణిని ఆశ్రయించారు.. ఇలా భూ ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు జనవాణికి వచ్చాయి..

# ఢిల్లీలో బీజేపీదే అధికారం



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీదే అధికారమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ.2,500 చొప్పున పడుతాయని హామీ ఇచ్చారు. ఆర్కే పురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోమని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టంచేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్నవారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ హయాంలో రూ.12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ.12లక్షల ఆదాయంపై దాదాపు రూ.10 లక్షలు ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తుచేశారు.

పదిపన్నేండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 లక్షలు సంపాదిస్తే రూ.2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదని ప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్త వసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చుమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.

### పథకాలన్నీ కొనసాగిస్తాం

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

### స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడుల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

### మహిళలందరికీ రక్షణ కవచం

దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

### అవినీతిలో దెందూదొందే

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్సిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాల్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

### బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్లు సులభతరమవుతాయని అన్నారు.

### నెహ్రూ, ఇందిరపై చురకలు

ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉంటే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

### కార్యకర్తలకు దిశానిర్దేశం

ఫిబ్రవరి 5వ తేదీ ఎంతో దూరంలో లేదని, బీజేపీ కార్యకర్తలు, శ్రేయాభిలాషులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి కుటుంబాన్ని, ఓటరును కలుసుకుని మోదీ అభినందనలు, శాల్యుటేషన్‌ను వారికి చేరవేయాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీని ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని, ఫిబ్రవరి 5న బీజేపీకి ఓటు వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమతో ఐదుగురిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు.

# మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు. ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా



గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.

### స్వతంత్ర పరిశీలకులను నియమించండి.. ఈసీకి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులే ఉండటంతో పార్టీల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కార్యకర్తలపై దాడుల ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల కమిషన్‌కు ఆదివారంనాడు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి స్వతంత్ర పరిశీలకులను నియమించాలని ఈసీని కోరారు. ఆప్ వలంటీర్లకు రక్షణ కల్పించాలని, కార్యకర్తలపై దాడులను నిలువరించడంలో విఫలమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని కేజ్రీవాల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు విజ్ఞప్తి చేశారు. దాడుల ఘటనలకు బాధ్యులైన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని కోరారు. శనివారంనాడు రోహిణి ఏరియాలో జరిగిన బహిరంగం సభలో ఆప్ ఎమ్మెల్యే మొహిదర్ గోయల్‌పై దాడి జరిగిందన్నారు. సెక్టార్ 11లోని పాకెట్ హెచ్ నివాసులతో గోయెల్ మాట్లాడుతుండగా ఆయనపై దాడి జరిగినట్టు చెప్పారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా ఆప్ కార్యకర్తలపై బీజేపీ వర్కర్లు దాడికి పాల్పడినట్టు రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఎన్నికల కమిషన్‌కు శనివారంనాడు లేఖ రాశారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు..

## త్రివేణీ సంగమంలో 42 లక్షల మంది పుణ్యస్నానాలు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారురు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

## "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం'

రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం ఉందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు నిర్మలా సీతారామన్. ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారని, అందుకే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వగలిగామని చెప్పారు. అయితే.. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధాని మోదీని ఎలా ఒప్పించగలిగారు అని అడగ్గా.. ఆసక్తికర సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి. ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారని, ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదని వివరించారు. కాకపోతే..వేరే రకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా..వాటిని చక్కదిద్దగలిగానని అన్నారు. నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోందని చెప్పారు నిర్మలా సీతారామన్. డైరెక్ట్ ట్యాక్స్‌ల భారాన్ని వీలైనంత వరకూ తగ్గించాలని చూసినట్టు తెలిపారు. ట్యాక్స్ కట్టడాన్ని చాలా మంది ఓ గౌరవంగా భావిస్తున్నారని, వాళ్ల గౌరవానికి తగ్గట్టుగా వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సామాన్యుల మనసు తెలుసు కుంటారని, వాళ్ల మాటలు వింటారని అన్నారు నిర్మలా సీతారామన్. అందుకే ట్యాక్స్ మినహాయింపు ఇవ్వగలిగామని వెల్లడించారు. ప్రజల కోసం తీసుకొచ్చిన బడ్జెట్ అని వివరించిన ఆమె..పన్ను తగ్గింపు విషయాన్ని చెప్పగానే ప్రధాని మోదీ అంగీకరించారని అన్నారు. కాకపోతే కొంత మంది బ్యూరోక్రాట్స్‌ని ఒప్పించడానికే చాలా సమయం పట్టిందని తెలిపారు. "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం" అని స్పష్టం చేశారు. ఈ పన్ను మినహాయింపు గురించి ఆర్థికమంత్రి ప్రకటన చేసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బల్ల చరిచారు. ఆమె నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభినందించారు. కేంద్రమంత్రులు కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన తరవాత ప్రధాని మోదీ ప్రత్యేకంగా నిర్మలా సీతారామన్ దగ్గరకు వెళ్లి అభినందించారు. ఇది ప్రజల బడ్జెట్ అని కితాబునిచ్చారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మవోయిస్టులు, భద్రత దళాల మధ్య బీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్‌ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీని బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు–ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి. మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన స్థలంలో ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గంగలూరు పీఎస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా సమావేశమైనట్లు నిఘా వర్గాల ద్వారా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. దీంతో మావోయిస్టులకు పోలీసులు తారస పడ్డారు. దాంతో మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిస్పందనగా పోలీసులు సైతం కాల్పులు జరిపారు. మరోవైపు గత నెల రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో దాదాపు 50 మంది మావోయిస్టులు మరణించారు. ఇంకా చెప్పాలంటే.. జనవరి 16వ తేదీన బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ కొద్ది రోజులకే ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుదు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ చలపతి అలియాస్ జయరాం మృతి చెందారు. ఆయనపై రూ. కోటి రివార్డుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 24 మంది మరణించారు. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో గతేడాది అంటే..2024లో ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోయారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం ఇంకా మావోయిస్టులు అలజడి ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో సైతం మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం నడుం బిగించింది.

## గిరిజన వ్యవహారాల శాఖను

## ఉన్నత కులాల వారికి ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమిం చాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు. కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు.

మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## రాజీనామా చేస్తా..

## అయోధ్య ఎంపీ సంచలన ప్రకటన



**అయోధ్య:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 22 ఏళ్ల దళిత యువతి దారుణ హత్య సంచలనమైంది. బాధిత కుటుంబాన్ని కలిసిన సమాజ్‌వాద్ పార్టీ అయోధ్య ఎంపీ అవధేష్ ప్రసాద్ ఈ ఘటనపై ఆదివారంనాడు ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడ్చారు. "ఆమెను కాపాడలేకపోయాను, నేను రాజీనామా చేస్తాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పక్కనే ఉన్న మాజీ మంత్రి నారాయణ్ పాండే పవన్, ఎస్పీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ యాదవ్ ఆయనను ఊరడించే ప్రయత్నం చేశారు. మృతురాలి కోసం పోరాడాలని, ఆమెకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికి ఆయన వెంటనే స్పందిస్తూ, ఢిల్లీ వెళ్తాను.. లోక్‌సభలో ప్రధాని ముందు ఈ అంశం లేవనెత్తుతాను, ఆ విషయంలో న్యాయం జరక్కుండే లోక్‌సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తానంటూ కంటతడి పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

### ఏం జరిగింది?

గత గురువారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన దళిత మహిళ ఆ గ్రామానికి 500 మీటర్ల దూరంలోని ఒక కాలువలో మృతదేహంగా శనివారం ఉదయం కనిపించింది. ఆమె కాళ్లు, చేతులు కట్టేసి ఉండటంతో పాటు శరీరంపై పలు చోట్ల లోతైన గాయాలు, ఫ్రాక్చర్లు ఉన్నాయని, కళ్లు తీసేశారని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనా స్థలి వద్దే జరిగిన దారుణం చూసి మృతురాలి సోదరి, ఇద్దరు మహిళలు స్పృహతప్పి పడిపోయారు. కాగా, శుక్రవారం రాత్రి యువతి కనిపించకుండా పోయినట్టు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశామని, మృతదేహం కనిపించడంతో పోస్ట్‌మార్టం కోసం పంపామని, రిపోర్ట్ రాగానే తదుపరి చర్యలు తీస్నుంటామని సర్కిల్ ఆఫీసర్ అషుతోష్ తివారి తెలిపారు. అయితే పోలీసులకు సకాలంలో ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి గాలింపు చర్యలు చేపట్టలేదని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఘటనా స్థలికి పెద్దఎత్తున చేరుకున్న గ్రామస్థులు బాధితురాలికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేసుపై విచారణ జరుపుతున్న పోలీసులు బాధ్యులైన వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# మొదలైన లావణ్య 'సతీ లీలావతి' ప్రయాణం



టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న లావణ్య త్రిపాఠి కొత్త చిత్రం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ సంయుక్త నిర్మాణంలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రానికి 'సతీ లీలావతి' అని టైటిల్ పెట్టారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ వంటి విభిన్న చిత్రాలతో పేరు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సతీ లీలావతి చిత్రం సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి. ఆనంద ప్రసాద్, జెమినీ కిరణ్ వంటి సినీ ప్రముఖులు హాజరయ్యారు. నిర్మాత హరీష్ పెద్ది ముహూర్తపు క్లాప్ కొట్టగా, వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఇందులో లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. లావణ్య త్రిపాఠి ఇప్పటికే తన టాలెంట్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమెకు ఈ చిత్రం మరింత పేరు తెచ్చిపెట్టే అవకాశముంది. దేవ్ మోహన్ కూడా తన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందేలా చేస్తున్నారు. చిత్ర బృందం ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన దర్శకుడు తాతినేని సత్య, "సతీ లీలావతి చిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. లావణ్య, దేవ్ మోహన్ జంట ఫ్రెష్ లుక్‌తో అలరిస్తారని తెలిపారు. ఈరోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తున్నాం," అని చెప్పారు. చిత్ర నిర్మాతలు నాగమోహన్ బాబు, రాజేష్ మాట్లాడుతూ, "మా చిత్రం ఆడియెన్స్‌కు అన్ని విధాలా కనెక్ట్ అవుతుందని నమ్మకం ఉంది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సహకారం మా చిత్రానికి మరింత బలం చేకూర్చింది," అని తెలిపారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రత్యేకంగా హాజరై అభినందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని, సతీ లీలావతి చిత్రం ప్రేక్షకుల మనసులను గెలుచుకునేలా ఉంటుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక లావణ్య త్రిపాఠి ఈ చిత్రంతో మరో మెమరబుల్ పాత్రను తన ఖాతాలో జమ చేసుకోవాలని ఆశిస్తోంది. మరి సినిమా ఎలాంటి ఫలితన్ను ఇస్తుందో చూడాలి.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్‌కు గ్రామీ పురస్కారం

**లాస్ ఏంజెల్స్ వేదికగా అట్టహాసంగా గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం**

**జిమ్మీ 'ది లాస్ట్ సండేస్ ఇన్ ప్లేన్స్'కు బెస్ట్ ఆడియో బుక్ నేరేషన్ విభాగంలో అవార్డు**

**మరణానంతరం ఆయనను వరించిన పురస్కారం**





అమెరికాలోని లాస్ ఏంజెల్స్ వేదికగా గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్లు హాజరై సందడి చేస్తున్నారు. కాగా, ఈ వేడుకల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్‌ను గ్రామీ అవార్డు వరించింది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన జిమ్మీ కార్టర్ (100) గతేడాది డిసెంబర్ 30న కన్నుమూసిన విషయం తెలిసిందే. మరణానంతరం ఆయనను ఈ పురస్కారం వరించింది. ఆయన రచించిన 'ది లాస్ట్ సండేస్ ఇన్ ప్లేన్స్'కు బెస్ట్ ఆడియోబుక్ నేరేషన్ విభాగంలో అవార్డు లభించింది. ఈ అవార్డును ఆయన మనవడు జేసన్ కార్టర్ అందుకున్నారు.జిమ్మీ కార్టర్ అమెరికాకు 39వ అధ్యక్షుడిగా పని చేశారు. తన పదవీకాలంలో ప్రపంచ శాంతి కోసం ఆయన కృషి చేశారు. 1980 ఎన్నికల్లో ఆయన ఓడిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రపంచ శాంతికి కృషి చేసినందుకు గాను 2002లో ఆయనకు నోబెల్ శాంతి బహుమతి లభించింది.




# ప్రళయ కాల రుద్రుడు

## 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ ఫస్ట్ లుక్... !

మంచు విష్ణు కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప'. భారీ బడ్జెట్ తో, భారీ తారాగణంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ చిత్రంలో కీలక పాత్రను పోషిస్తున్నారు. 'రుద్ర' పాత్రలో ప్రభాస్ నటించారు. ఈ చిత్రంలో ప్రభాస్ ఫస్ట్ లుక్ ను చిత్ర బృందం రివీల్ చేసింది. ఈ సినిమాను సొంత బ్యానర్ పై మంచు విష్ణు నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# నేను ఇడ్లీ బ్యూటీని.. మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.డైట్ ఎప్పుడు అయిపోతుందా? అని ఆత్రంగా ఎదురు చూస్తోందిట. అలాగని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయనంటోంది. తాను తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకుంటానని తెలిపింది. నిధి ఇడ్లీ ఇష్టపడినట్లే కీర్తి సురేష్ దోశెలను ఇష్టపడుతుంది. వంద రకాల బ్రేక్ పాస్ట్ లు ముందు పెట్టినా దోశె తిన్నంతగా ఇంకేమీ తినని గతంలో తెలిపింది. మరి అలాంటి ఇడ్లీ-దోశె భామలు ఇంకెంత మంది ఉన్నారో.

# ఒక స్టార్ హీరోకి 'నో' చెప్పాను: అనసూయ



సినీ పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ గురించి ఇప్పటికే ఎంతో మంది బహిరంగంగా మాట్లాడారు. లైంగిక వేధింపుల గురించి పలువురు నటీమణులు తమ అనుభవాలను వెల్లడించారు. తాజాగా సినీ నటి అనసూయ ఈ అంశంపై మాట్లాడుతూ సంచలన విషయాలను వెల్లడించారు. ఓ స్టార్ హీరో అడిగితే తాను 'నో' చెప్పానని అనసూయ వెల్లడించారు. అదే విధంగా ఒక పెద్ద డైరెక్టర్ కూడా అడిగితే సున్నితంగా తిరస్కరించానని చెప్పారు. దీనివల్ల తాను పలు ఆఫర్లను కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. నో చెప్పడమే కాదు... దాని వల్ల వచ్చే సమస్యలను కూడా ఎదుర్కొనే ధైర్యం అమ్మాయిల్లో ఉండాలని సూచించారు. అవకాశాల కోసం వచ్చే అమ్మాయిలను హీరోలతో పాటు దర్శకులు, నిర్మాతలు వాడుకోవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. స్కూల్లో చదువుకునే రోజుల్లోనే తనకు ప్రపోజ్ చేశారని... తాను తిరస్కరించానని అనసూయ చెప్పారు. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రపోజల్స్ వచ్చాయని తెలిపారు. అమ్మాయిలు కూడా ఈజీ వేలో ఛాన్సులు రావాలని కాకుండా... కష్టాన్ని నమ్ముకుని ప్రయత్నించాలని అనసూయ సూచించింది.తనను ఇష్టపడే వాళ్ల కోసం సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేస్తుంటానని చెప్పింది. అయితే, తాను ఎలాంటి దుస్తులు వేసుకోవాలనేది తన ఇష్టమని తెలిపింది. తాను ఫుల్ డ్రెస్ వేసుకోవాలా? లేక బికినీ వేసుకోవాలా? అనేది తన ఇష్టమని చెప్పింది. తనపై మీ పెత్తనమేంటని నెటిజన్లపై ఫైర్ అయింది.

# ఇన్స్టాలోకి ఎంట్రీ ఇచ్చిన బ్రహ్మానందం... క్షణాల్లోనే భారీగా ఫాలోయర్స్!



తెలుగు సినీ పరిశ్రమలోని దిగ్గజాల్లో బ్రహ్మానందం ఒకరు. నాలుగు దశాబ్దాలుగా తన నటనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తూనే ఉన్నారు. ఇక సోషల్ మీడియాలో బ్రహ్మానందం లేని మీమ్ కంటెంట్ ను ఊహించుకోలేము. అలాంటి బ్రహ్మి సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయన ఇన్స్టాగ్రామ్ లో ఖాతా తెరిచారు. బ్రహ్మానందం ఇన్స్టాలోకి వచ్చిన క్షణాల్లోనే ఆయనను ఫాలో అయ్యేవారి సంఖ్య భారీగా పెరిగిపోయింది. లక్షన్నరకు పైగా ఆయనను ఫాలో అవుతున్నారు.